# పత్రిక ప్రకటన
# ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రతిపాదిత విద్యా సంస్కరణలు

విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు మరియు ఇతర భాగస్వామ్య పక్షాల నుండి వచ్చిన సూచనలు మరియు సలహాలను ఆధారంగా చేసుకుని ఇంటర్మీడియట్ విద్యా మండలి, ఆంధ్రప్రదేశ్ వారు క్రింద పేర్కొనబడిన విద్యాసంస్కరణలను ప్రతిపాదించడం జరిగినది.

## (i) సిలబస్ మరియు పాఠ్యపుస్తకాల సవరణ:

జాతీయకరికులమ్ఫ్రేమ్వర్క్-2023 ని అనుసరించి “**ఒక సిలబస్ విద్యార్థికి అవసరమైన అభ్యాస ఫలితాలను సాధించడానికి అవసరమైన విషయ పరిజ్ఞానాన్ని మాత్రమే అందించాలి. ఇది విషయపరిజ్ఞానం యొక్క పరిధి మరియు తీవ్రతల మధ్య సమతుల్యతను పాటిస్తూ విద్యార్థులు విషయాన్ని గుర్తుంచుకోవడం కంటే అవగాహన చేసుకోవడానికి వారు అభ్యాసనంలో నిమగ్నం అయ్యే విధంగా ఉండాలి**.”

**<u>సంస్కరణల యొక్క ఆవశ్యకత:</u>**

- ప్రస్తుతం అమల్లో ఉన్న ఇంటర్మీడియట్ విద్య సిలబస్ లో గత కొన్నిసంవత్సరములుగా ఎటువంటి సవరణలు జరగలేదు.గతంలో చేపట్టబడిన సవరణలు క్రింది పేర్కొనబడిన విద్యా సంవత్సరాల లో జరిగినవి.

| | | |
|---|---|---|
| సైన్స్ సబ్జెక్టులు | ప్రథమ సంవత్సరం - 2012-13 | ద్వితీయ సంవత్సరం - 2013-14 |
| ఆర్ట్స్ సబ్జెక్టులు | ప్రథమ సంవత్సరం - 2014-15 | ద్వితీయ సంవత్సరం - 2015-16 |
| భాషలు | ప్రథమ సంవత్సరం - 2018-19 | ద్వితీయ సంవత్సరం - 2019-20 |

- పాఠశాల విద్యాశాఖ వారు విద్యా సంవత్సరం 2024 - 25 నుండి 10వతరగతిలో NCERT పాఠ్య పుస్తకాలను ప్రవేశపెట్టివున్నారు. తదనుగుణంగా 2025 - 26 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో విద్యాభ్యాసన ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా సజావుగా సాగడానికి NCERT పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.

- జాతీయస్థాయి పోటీ పరీక్షలు అయినా NEET & JEE సిలబస్లతో సారూప్యత సాధించడానికి కూడా ప్రస్తుతం అమల్లో ఉన్న సిలబస్ను సవరించవలసిన అవసరం ఏర్పడుతుంది.
- దేశవ్యాప్తంగా 15 పైగా రాష్ట్రాలు తమ ఇంటర్మీడియట్ విద్యా ప్రణాళిక అమలులో NCERT పాఠ్య పుస్తకాలను ప్రవేశపెట్టాయి.

## ప్రతిపాదిత సిలబస్ సవరణ ప్రణాళిక:

తేదీ. 01-10-2024 నా విద్యారంగంలో విశేషమైన అనుభవం కలిగిన విశ్వవిద్యాలయ ఆచార్యులు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు మరియు జూనియర్ కళాశాల అధ్యాపకులతో ప్రతి సబ్జెక్టుకి ఒక కమిటీ చొప్పున మొత్తం 14 కమిటీలను ఏర్పాటుచేసి, వారిసిఫార్సులమేరకుక్రిందిమార్పులనుప్రతిపాదించడమైనది.

## సైన్స్ సబ్జెక్టులు (గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ):

| | | |
|---|---|---|
| ప్రథమ సంవత్సరం | - | విద్యా సంవత్సరం 2025 - 26 నుండి సవరించబడిన NCERT పాఠ్య పుస్తకాలు ప్రవేశ పెట్టుట |
| ద్వితీయ సంవత్సరం | - | విద్యా సంవత్సరం 2025 - 26 లో NCERT అనుసరించి అమలులో ఉన్న సిలబస్ తగ్గించుట మరియు విద్యా సంవత్సరం 2026 - 27 నుండి పూర్తిస్థాయి సవరించబడిన NCERT పాఠ్యపుస్తకాలను ప్రవేశ పెట్టుట. |

## కళలు & మానవీయ శాస్త్రాలు (పౌరశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, చరిత్ర, వాణిజ్యం):

| | | |
|---|---|---|
| ప్రథమ సంవత్సరం | - | విద్యా సంవత్సరం 2025 - 26 లో ఇంటర్మీడియట్ విద్యా మండలి సిలబస్కు అనుగుణంగా రూపొందించబడిన పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టుట. |
| ద్వితీయ సంవత్సరం | - | విద్యా సంవత్సరం 2025 - 26 లో ప్రస్తుతం అమల్లో ఉన్న సిలబస్ ను యధాతధంగా కొనసాగించుటమరియు విద్యా సంవత్సరం 2026 - 27 నుండి ఇంటర్మీడియట్ విద్యా మండలి సిలబస్కు అనుగుణంగా రూపొందించబడిన పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టుట. |

## భాషలు (ఇంగ్లీష్, తెలుగు, హిందీ సంస్కృతం, ఉర్దూ):

| | | |
|---|---|---|
| ప్రథమ సంవత్సరం | - | విద్యా సంవత్సరం 2025 - 26 లో ఇంటర్మీడియట్ విద్యా మండలి సిలబస్కు అనుగుణంగా |

| | |
|---|---|
| | రూపొందించబడిన పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టట. |
| ద్వితీయ సంవత్సరం | - విద్యా సంవత్సరం 2025 - 26 లో ప్రస్తుతం అమల్లో ఉన్న సిలబస్ ను యథాతథంగా కొనసాగించుటమరియు విద్యా సంవత్సరం 2026 - 27 నుండి ఇంటర్మీడియట్ విద్యా మండలి సిలబస్కు అనుగుణంగా రూపొందించబడిన పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టట. |

ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు విద్యావేత్తల యొక్క సూచనల కొరకు సబ్జెక్టు వారీగా సవరించబడిన సిలబస్ ను ఇంటర్మీడియట్ విద్యా మండలి పోర్టల్ (bie.ap.gov.in) నందు పొందుపరచడం జరుగుతుంది.

**(ii) నూతన సబ్జెక్ట్ కాంబినేషన్ల ప్రతిపాదన:**

రెండవసబ్జెక్టును ఎలక్టివ్ మార్చడంతో పాటు అదనపు సబ్జెక్టులను చేర్చడం ద్వారా విద్యార్థులకు మరింత వసులుబాటు కల్పించుట కొరకు ప్రతిపాదించడమైనది.

**సంస్కరణల యొక్క ఆవశ్యకత:**

- ప్రస్తుతం ఇంటర్మీడియట్ విద్య మండలి సైన్స్ విద్యార్థుల కొరకు రెండు భాషలు &నాలుగు ప్రధాన సబ్జెక్టులు (మొత్తం 6 సబ్జెక్టులు) మరియు ఆర్ట్స్ విద్యార్థుల కొరకు రెండు భాషలు &మూడు ప్రధాన సబ్జెక్టులు (మొత్తం 5 సబ్జెక్టులు) విధానాన్ని అమలు చేస్తుంది. అయితే ఈ విధానాన్ని కొన్ని విశ్వవిద్యాలయాలు గుర్తించడానికి విముఖత చూపిస్తున్నాయి. వారు ఒక భాష నాలుగు ప్రధాన సబ్జెక్టుల (మొత్తం 5 సబ్జెక్టులు) విధానాన్ని అవలంబించమని సూచిస్తున్నారు.
- విద్యార్థుల నుండిMBiPCకోర్సు కొరకు విపరీతమైన డిమాండ్ ఉండటం.
- విద్యార్థుల నుండి మానవీయ శాస్త్ర కోర్సులలో వివిధ రకాల సబ్జెక్టు కాంబినేషన్లను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ కొరకు డిమాండ్ ఉండటం.

**నూతనంగా ప్రతిపాదించబడే సబ్జెక్టు కాంబినేషన్లు:**

| | |
|---|---|
| **1వసబ్జెక్ట్** | ఇంగ్లీషు తప్పనిసరి సబ్జెక్టు |
| **2వసబ్జెక్ట్** | ఎలక్టివ్(భాష లేక ప్రధాన సబ్జెక్టుని ఎంపిక చేసుకొనవచ్చు) 23 రకాల ఎంపికలు అందుబాటులో కలవు. లిస్టు ఇంటర్మీడియట్ విద్యా మండలి పోర్టల్ (bie.ap.gov.in) నందు పొందుపరచడం జరుగుతుంది. |
| **3, 4, 5వసబ్జెక్టులు** | • ప్రధాన సబ్జెక్టులు - సైన్స్ లేదా మానవీయత శాస్త్రాలు.<br>• గణితం- A మరియు గణితం- B లను విలీనం చేసి ఒకే గణితం పేపర్ గాను అదేవిధంగా వృక్ష శాస్త్రం |

| | |
|---|---|
| | మరియు జంతు శాస్త్రాలను విలీనం చేసి జీవశాస్త్రంగాను సవరణ చేయడానికి ప్రతిపాదించడం అయినది.<br>• సైన్స్ కాంబినేషన్లు- MPC, BiPC<br>• మానవీయత శాస్త్రం నామినేషన్లు - CEC, HEC, MEC etc (26 కాంబినేషన్లు) |
| **6వసబ్జెక్ట్** | • అదనపు ఐచ్ఛిక సబ్జెక్టు (భాష లేక ప్రధాన సబ్జెక్టుని ఎంపిక చేసుకొనవచ్చు) 23 రకాల ఎంపికలు అందుబాటులో కలవు. లిస్టు ఇంటర్మీడియట్ విద్యా మండలి పోర్టల్ (bie.ap.gov.in) నందు పొందుపరచడం జరుగుతుంది.<br>• విద్యార్థి 6వ సబ్జెక్టును ఎంపిక చేసుకుని దానిలో ఉత్తీర్ణత సాధించి మొదటి ఐదు సబ్జెక్టులలో ఒక సబ్జెక్టులో మాత్రమే ఉత్తీర్ణత సాధించలేకపోతే 6వ సబ్జెక్టుని ప్రధాన సబ్జెక్టుగా పరిగణించి అతను ఉత్తీర్ణత ఉత్తీర్ణుడయ్యాడ ని తీర్మానించబడుతుంది.6వ సబ్జెక్టు ను ప్రధాన సబ్జెక్టుగా పరిగణించి ఈ విధానం చెల్లుబాటు కావాలంటే విద్యార్థి యొక్క ఐదు ప్రధాన సబ్జెక్టులో ఇంగ్లీషు తప్పనిసరిగా ఉండాలి. |

### (iii) పరీక్షలలో మార్కుల కేటాయింపు విధానంలో ప్రతిపాదిత సంస్కరణలు:

CBSE నమూనా ప్రకారం థియరీ పరీక్షలు మరియు అంతర్గత/ప్రయోగ పరీక్షల మధ్య సబ్జెక్టులవారీగా మొత్తం మార్కులు మరియు భారత్వాల అమరిక పునఃనిర్ణయించాల్సిందిగాప్రతిపాదించడమైనది.

## సంస్కరణల యొక్క ఆవశ్యకత:

- CBSE మార్కుల కేటాయింపు విధానం ప్రకారం థియరీ మరియు అంతర్గత లేక ప్రయోగ పరీక్షల మధ్య మార్కుల సమతుల్యత ఉండాలంటే విద్యా మండలి అవలంబించే మూల్యాంకన విధానాలను సవరించాలి.
- ఇది విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన మరియు పరిశోధన సామర్థ్యాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది.
- ఈ ప్రతిపాదన జాతీయ విద్యా విధానం - 2020 మార్గదర్శకాలకు అనుగుణంగా ఉంది. ఇది లోతైన అవగాహన కోసం వివరణాత్మక అంశాలతో పాటు విశ్లేషణ, విమర్శనాత్మక ఆలోచన మరియు సమస్య పరిష్కారం వంటి ఉన్నత స్థాయి ఆలోచనా నైపుణ్యాలను అంచనా వేయాలని సూచిస్తుంది.

## మార్కుల కేటాయింపు విధానంలో ప్రతిపాదిత సంస్కరణలు:

- భాషలు మరియు మానవీయ శాస్త్ర సబ్జెక్టులైనాసివిక్స్, కామర్స్, హిస్టరీ మరియు ఎకనామిక్స్‌లలో మొత్తం 100 మార్కులకు గాను 80 మార్కులు థియరీ పరీక్షలకు , 20 మార్కులు అంతర్గత పరీక్షలకు ( ప్రాజెక్టు వర్క్ లేదా పరిశోధనా కృత్యాలకు ) కేటాయించవలసి వస్తుంది.
- మొత్తంగా ప్రతి కోర్సుకి కేటాయించబడిన మార్కులు 500.
  - మానవీయత శాస్త్ర గ్రూపులకు సంబంధించి 400 మార్కులు థియరీ పరీక్షలకు 100 మార్కులు అంతర్గత మూల్యాంకనానికి కేటాయించడం జరుగుతుంది.
  - MPC గ్రూపుకుసంబంధించి 380 మార్కులు థియరీ పరీక్షలకు 120 మార్కులు అంతర్గత లేక ప్రాక్టికల్ పరీక్షలకు కేటాయించడం జరుగుతుంది.
  - BiPCగ్రూపుకు సంబంధించి 370మార్కులు థియరీ పరీక్షలకు 130మార్కులు అంతర్గత లేక ప్రాక్టికల్ పరీక్షలకు కేటాయించడం జరుగుతుంది.

| **సబ్జెక్టులు** | **బోర్డు పరీక్షలు** | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | MPC | | **BiPC** | | **సబ్జెక్టులు** | మానవీయత శాస్త్ర గ్రూపు | |
| | Theory | అంతర్గత /□□□□□□ పరీక్ష | Theory | అంతర్గత /□□□□□□ పరీక్ష | | Theory | అంతర్గత /□□□□□□ పరీక్ష |
| ఇంగ్లీషు | 80 | 20 | 80 | 20 | ఇంగ్లీషు | 80 | 20 |
| ఎలక్టివ్ | 80 | 20 | 80 | 20 | ఎలక్టివ్ | 80/70 | 20/30 |
| గణితము/ జీవశాస్త్రము | 80 | 20 | 70 | 30 | ప్రధాన సబ్జెక్టు - 1 | 80 | 20 |
| భౌతిక శాస్త్రం | 70 | 30 | 70 | 30 | ప్రధాన సబ్జెక్టు - 2 | 80 | 20 |
| రసాయన శాస్త్రం | 70 | 30 | 70 | 30 | ప్రధాన సబ్జెక్టు - 3 | 80 | 20 |
| అదనపు సబ్జెక్టు (ఐచ్ఛికం) | - | - | - | - | అదనపు సబ్జెక్టు (ఐచ్ఛికం) | - | - |
| మొత్తం (500) | 380 | 120 | 370 | 130 | మొత్తం (500) | 400 | 100 |

బోర్డు పరీక్షల్లో ఒక మార్కు ప్రశ్నలైన బహుళైచిక ప్రశ్నలు, ఖాళీల పూరణ మరియు ఏకపద సమాధాన ప్రశ్నలు మొదలగు విషయకేంద్రీకృత ప్రశ్నలను ప్రవేశపెట్టడం గురించి ప్రతిపాదించడమైనది. వ్యాస రూప సమాధాన ప్రశ్నలకు 8 మార్కులకు బదులుగా 5/6 మార్కులు కేటాయించడం గురించి ప్రతిపాదించడం అయినది.

## (iv) ఇంటర్మీడియట్ విద్యా మండలి చే నిర్వహించబడే ప్రథమ సంవత్సరాంత పరీక్షల తొలగింపు ప్రతిపాదన:

- విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని తగ్గించాలనేఏకైక లక్ష్యంతో, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంపబ్లిక్ పరీక్షలను తొలగించి ద్వితీయ సంవత్సరంపబ్లిక్ పరీక్షలను మాత్రమే నిర్వహించాలని ప్రతిపాదించడమైనది.

## సంస్కరణల యొక్క ఆవశ్యకత:

- CBSE 11వ తరగతిలో బోర్డు పరీక్షను నిర్వహించడం లేదు.

- అత్యధిక శాతం కళాశాలలో మరియు విశ్వవిద్యాలయాల్లో ప్రవేశానికి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్ని మాత్రమే అర్హత పరీక్షలు గా పరిగణిస్తున్నాయి. మొదటి సంవత్సరం పరీక్షల్ని వారు పరిగణలోకి తీసుకొనట్లేదు.
- ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరపబ్లిక్ పరీక్షలను తొలగించడం ద్వారా మొదటి సంవత్సరంలోని కీలక అంశాలపై విద్యార్థులు పట్టు సాధించడమే కాకుండా వాటి ఆధారంగా రెండో సంవత్సరంలోని పలు అంశాలపై సమగ్రమైన అవగాహన పెంపొందించుకొని జాతీయస్థాయి పోటీపరీక్షలైన NEET మరియు JEEలలోవిజయం సాధించడానికి అవకాశం ఏర్పడుతుంది.
- మూల్యాంకన విధానంలో CBSE మరియు ఇతర రాష్ట్ర విద్యా మండలి లతో సారూప్యత మరియు సమానత్వం సాధించాలంటే మొదటి సంవత్సరపబ్లిక్ పరీక్షలను తొలగించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.

## ప్రతిపాదిత సంస్కరణ

- ఇంటర్మీడియట్ విద్యా మండలి రూపొందించిన సిలబస్ మరియు బ్లూ ప్రింట్ లో ఆధారంగా జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం పరీక్షలను అంతర్గతంగా నిర్వహిస్తారు.
- ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షను ద్వితీయ సంవత్సరం సిలబస్ లో మాత్రమే విద్యా మండలి వారు నిర్వహించి ఫలితాలను విడుదల చేయడం.

## సూచనలు మరియు సలహాల కొరకు:

ప్రతిపాదిత సంస్కరణలపై తేదీ 26 జనవరి, 2025లోపు ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు విద్యావేత్తల నుండి సూచనలు ఆహ్వానించబడ్డాయి. ప్రతిపాదిత సంస్కరణల యొక్క విధానములు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి: bie.ap.gov.in. అభిప్రాయాలు మరియు సూచనలను biereforms@gmail.com ఇమెయిల్ ఐడి కి పంపవచ్చు.